# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027.సెల్.9440064440

సర్క్యులర్ నెం. 24/2023 తేది.04-09-2023

## వినాయక చవితి పండుగ శుభాకాంక్షలతో.....

**డియర్ కామ్రేడ్స్,**

నేషనల్ కౌన్సిల్ సమావేశము తరువాత 3వ వేజ్ రివిజన్ పై చర్చ లేమీ జరుగలేదు. మేనేజ్‌మెంట్ యొక్క నెగెటివ్ యాటిట్యూడ్‌లో మార్పు లేదు. ఒక వైపు కంపనీ లాభాలలో యున్నదని చెప్పుతు, వేజ్ రివిజన్ అనగానే మళ్ళీ డి.పి.ఇ. గైడ్ లైన్స్‌లు అడ్డువస్తున్నాయని అంటున్నారు. మన వేజ్ రివిజన్ సి.ఎం.డి. గారి పరిధిలోనిదే అని చెప్పిన వినటం లేదు. వారి మొండి వైఖరి కారణంగా స్టాగ్నేషన్‌లో యున్న వారికి న్యాయము చేయలేకపోతున్నాము. కేంద్ర ప్రభుత్వానికి మన ఆస్తుల మీద యున్న ప్రేమ వేజ్ రివిజన్‌పై లేదు. ఇది మంచి పరిణామము కాదు. ఇక అధికారులతో మాట్లాడాలంటే ఉదయం నుండి సాయంత్రము వరకు సమావేశాలని దాటవేస్తున్నారు. క్యాజువల్ మజ్దూర్ల వేజెస్ సవరించమంటే వేజ్ రివిజన్‌తో ముడిపెడ్తున్నారు. ఇక రిటైర్డ్ వారికి పెన్షన్ రివిజన్‌పై గౌ॥ మంత్రి వర్యులు మాట ఇచ్చి 6 నెలలు కావస్తుంది. దానిపై కూడా ఆశించినంత జరుగుట లేదనిపిస్తుంది. మిగిలియున్న కార్మికులకు వేజ్ రివిజన్ ఇస్తే ఖర్చు ఎక్కువ కాదని, పెన్షన్ కంట్రిబ్యూషన్ భారము కంపెనీపై ఎక్కువగా యుండదని చెప్పినా చెవిటి వారి ముందు శంఖు ఊదినట్లుంది. పై పరిణామాల వల్ల కార్మికులు చాలా నిరుత్సాహంగా యున్నారు. వారు వేసే ప్రశ్నలకు ఎంత సమాధానమిచ్చినా వారిని ఒప్పించుట ఎవరి తరము కావటం లేదు. ఇది వాస్తవము ఇక 1-10-2000 తరువాత వచ్చిన వారి పెన్షన్ పరిస్థితి ఇంకా కొలిక్కి రావటము లేదు. వీటికి కారణము ఒక్కటే బి.ఎస్.ఎన్.ఎల్. మేనేజ్‌మెంట్ మరియు కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరి అని గుర్తించాలి.

ఇక మన రాష్ట్రానికి వస్తే సి.జి.ఎం.టి. గారిని కలిసి మాట్లాడం చాలా కష్టంగా యున్నది. ఎందుకంటే వారు ఆఫీసుకు రాగానే సమావేశాలు మొదలవుతావి. సర్కిల్ యూనియన్ కార్మికుల సమస్యలన్నింటిపై విడి విడిగా ఉత్తరాలు వ్రాసింది ఉత్తరాలకు రిప్లై ఇవ్వటం మేనేజ్‌మెంట్ దాదాపుగా మరచిపోయిందనిపిస్తుంది. క్రింది స్థాయి అధికారులు అన్నీ వింటారు కానీ యాక్షన్ ఉండదు. నాన్ ఎగ్జిక్యూటీవ్ ఉద్యోగుల సమస్యలపై చిన్న చూపు చూస్తున్నారు.

ఆర్.జె.సి.ఎం., మూడున్నర సంవత్సరాల తర్వాత జరిగింది. 2 నెలలు గడిచిపోయింది ఒప్పుకున్న సమస్యలు పరిష్కారమునకు నోచుకోవటము లేదు. సోప్స్ & టవల్స్ ఇచ్చుటలో బి.ఎస్.ఎన్.ఎల్.లో నున్న మహారాష్ట్ర, బిహార్ సర్కిల్‌లు ఆర్డర్స్ ఇచ్చినారని తెలియజేసిన మన రాష్ట్ర అధికారులకు కార్పోరేట్ ఆఫీస్ ఆర్డర్లు కావాలంటున్నారు. మరి బీహార్, మహారాష్ట్ర వారు ఇచ్చిన ఆర్డర్స్ స్వంత నిర్ణయాలా? బోదపడుట లేదు. డిపార్టుమెంట్‌కు సంబంధించిన బ్యాటరీ సెట్లు, విలువైన సామాగ్రి కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్‌లో దర్జాగా బయటకు పోతున్నవని తెలియచేసినా మా కేం సంబంధమన్నట్లుగా అధికారులు వ్యవహరించుట సహించరానిది. వరంగల్‌లో పనిచేస్తున్న ల్యాండ్ లైన్ వినియోగదారులకు మేసేజులు పంపి చెప్ప చేయకుండా డిస్‌కనెక్టు చేస్తున్నారు.

వినియోగదారులు ఆఫీసుకు వచ్చి పనిచేస్తున్న పోను ఎందుకు తీసివేసారంటే మీరు ఎఫ్.టి.టి.హెచ్. తీసుకోవాలని సలహానిస్తున్నారు. దాని పరమార్థము మీ కర్థం అయ్యిందని అనుకుంటాను.

హైదరాబాద్‌లో డి.ఎస్.ఎ.లు సి.ఎస్.సి.లో కూర్చుంటు, అచ్చట పనిచేస్తున్న సిబ్బంది సిమ్‌లు అమ్మనీయకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని చెప్పిన చర్యలు లేవు. క్రొత్తగా సిమ్‌లు కావాలని ఎవరైనా సి.ఎస్.సి. వస్తే డి.ఎస్.ఎ. ద్వారానే తీసుకోవాలని కొందరు అధికారులు సూచిస్తున్నారు. ఇక హైదరాబాద్‌లో డిసిప్లీనరీ కేసులు పరిష్కరించుటలో వింత పరిస్థితి యున్నది. పక్షపాత వైఖరి వల్ల ఇతరులకు అన్యాయం జరుగగుచున్నది.

మహబూబ్‌నగర్‌లో ఒక ఉద్యోగి 2217 రోజులు డ్యూటీ చేయలేదు. కానీ ఆ పీరియడ్‌లన్నింటిని రెగ్యులర్ చేసిన ఘనత అచ్చటి అధికారులకున్నది. ఇది సరికాదని చెప్పినా చలనము లేదు.

బి.ఎ. కాన్‌సెప్ట్ వచ్చిన తరువాత ఒ.ఎ.లలలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యలు పట్టించుకునే వారు లేరనిపిస్తుంది. దీని వల్ల జవాబు దారి తనము కరువైంది. ఔట్ సోర్సింగ్‌కు ఇస్తున్న గౌరవము పని చేస్తున్న ఉద్యోగులకు లభించుట లేదనేది నగ్న సత్యము.

ట్రాన్స్‌ఫర్‌ల విషయానికి వస్తే లక్ష కారణాలు చూపుట అలవాటైపోయింది. ఇది ఒక ఎన్.ఎఫ్.టి.ఇ. వారికే ఎందుకు ఉందో అధికారులకు తెలుసు. న్యాయముగా రావాల్సిన ట్రాన్స్‌ఫర్‌లు నెలల తరబడి పరిష్కరించబడుట లేదు. కారణాలేమైనా చాలా కాలము నుండి ట్రాన్స్‌ఫర్స్ కోసము ఎదురు చూస్తున్న వారి బాధ అరణ్య రోదనగా మారింది. కానీ ఏళ్ళ తరబడి ఒకే ప్రదేశములో పనిచేస్తున్న వారిని కలిదించడానికి అధికారులకు ధైర్యము లేదు. ఎన్.ఎఫ్.టి.ఇ. వారు వెళ్ళితే పిట్ట కథలు చెప్పుచున్నారు. ఇది అదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్‌లలో జరుగుచున్నది.

ఒక వైపు వేజ్ రివిజన్ రావటము లేదు, కనీసం చిన్న చిన్న సమస్యలు పరిష్కరించబడుటలేదు. మరి ఏం చేయాలి. ఇక రోడ్ మార్గాన్ని ఎన్నుకోవాలని ఆలోచిస్తున్నాము. మన కోరికలు అధికారుల పరిధిలోనివే కానీ కొందరి పక్షపాత వైఖరి కారణంగా న్యాయంగా బి.ఎస్.ఎన్.ఎల్. ను నమ్ముకొని పనిచేస్తున్న వారికి మొండి చెయ్యి చూపుట విచారకరము. మరియు బాదాకరమైన పరిణామము.

ఆన్‌లైన్ అటెండెన్స్‌ను ఇంకా టైట్ చేస్తున్నారు తేది. 29-08-2023న కార్పోరేట్ ఆఫీసు ఆర్డర్లు ఇచ్చినది. అంటే అది క్రింది స్థాయి ఉద్యోగులకే అన్యాయము జరుగుతుంది. పై వారికి మాత్రము ఏదీ వర్తించదు. ఇది మనము కళ్లారా చూస్తూన్నాము.

ప్రెసిడన్షియల్ ఆర్డర్లు రాని వారికి డాట్ అధికారులు క్రొత్త మార్గదర్శకాలు ఇచ్చారు. ఆ విధంగా అప్లై చేసిన వారి కేసులనే పరిష్కరిస్తామని డాట్ లో నున్న పెండింగ్ కేసులు కార్పోరేట్ ఆఫీసుకు పంపించారు. ఆర్డర్లు మన వెబ్ సైట్‌లో యున్నవి.

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - బి.ఎస్.ఎన్.ఎల్. జిందాబాద్**

**విప్లవాభివందనములతో...**

మీ విధేయుడు

ఎ. రాజమౌళి

**(ఎ.రాజమౌళి)**

సర్కిల్ కార్యదర్శి,

ఎన్.ఎఫ్.టి.ఇ. తెలంగాణ సర్కిల్

**ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్థిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**